Regd No. N 44
M. 38,3

విడిపత్రిక ౦-౧-౦

To Let

గోలకొండ పత్రిక

ప్రతిసోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కను తా. శ. ౧౯౪౪ తారణ సం. చైత్ర శు. ౧౦ [3౦-౬-౧౯౪౪] సోమవారము ● సంచిక ౯౫

రెండు జపాను సైన్యాలు గిరిలో చిక్కినవి

శత్రువులకు అపారనష్టము

సైన్యావారి ఆవల దళము మార్చి 3౦వ తేదీన పాడంటు అక్రమించుకొని పట్టుకొని లాకా-వైపు పురోగమిస్తున్నవి. యిచ్చట జపానువారి దాడిని ప్రతిఘటించి తైనా అమెరికా సైన్యాలు చాలానష్టము కలిగించినవి. సంగ్రామం నుండి మిట్కీనా పోవు రోడ్డుపైన విమానదాడులు నడుపు చున్నారు. శాంత ప్రదేశాన్ని మిత్రసైన్యాలు పట్టుకొన్నవి.

మార్గాను దక్షిణములో మనగస్తి దళాలు ముందుకుగా పనిచేస్తున్నవి. ఇంఫాల్ వద్ద జపాను సైన్యములు ముందుకు చొచ్చుకొని వచ్చుచున్నవి. టామూ పశ్చిమదిశ వద్ద మనదళములపై జపానువారు విమానాలు ప్రయోగించినారు. మార్చి ౨౯వ తేదీన కొహిమా కు ఉత్తరముగా కొద్దిమంది జపాను సైనికులు కోహిమా వైపుకు చొరబడి వచ్చినారు. వారు ఒక వంతెనను ధ్వంసముచేసిరి. ఇంకా కొన్ని స్థలాల వైపు శత్రుసైన్యాలు ముందుకు సాగివచ్చి మిత్రదళములతో యుద్ధము చేయుచున్నవి.

కోర్తురూ వ్యాలీకు దక్షిణమున మాత్రము గ్రామ ప్రాంతములో మనము ఆక్రమించుకొన్నది. ఛోసా మార్గమునకు ఉత్తరమున యింకను పోరాటము జరుగు చున్నదనియు, శత్రువులు కొంత ప్రదేశమును ఆక్రమించినారని తాజావార్తల వల్ల తెలియు చున్నది.

జర్మనీపై గొప్పవిమానదాడి

మార్చి 3౦వ తేదీనాడు బ్రిటిషు విమానాలు న్యూరెంబర్గ్ పై దాడి వెడలినవి. న్యూరెంబర్గులోని నగరముపైన చాలా బాంబులు వేయబడినవి. యింకా ఇతర ముఖ్య ప్రదేశాలపై దాడి సలుపబడినవి. ఈ దెబ్బలలో మనవిమానములు చాలానష్టమైనవి. మొత్తము ౯౬ తిరిగి రాలేదు.

ఇంగ్లండుపైన దాడులు

విమానశాఖవారి ప్రకటనలవల్ల శుక్రవారము రాత్రి ఉదయము ఇంగ్లండు తూర్పుతీరముపై శత్రు విమాన పంచకములు కలిగినవనీ, బాంబులు కొన్ని పడవేయడమే గాక కొంత నష్టము కలిగినదని తెలియుచున్నది.

వింగేటుగారి మరణము

ఇండోబర్మా సరిహద్దుప్రదేశాలలో మేజర్ జనరల్ వింగేట్ గారు విమానములో ప్రయాణము చేయుచుండగా ఏదోకారణమువల్ల విమానము పగిలిపోయి నేలకూలినది. వింగేటు గారు మరణించిరి. ఈయన బ్రిటిషు వారి గొప్పయోధుడు.

రుమేనియా సరిహద్దువద్ద జర్మనుల రక్షణయుద్ధాలు

మార్షల్ జుకోవ్ సైన్యాలు రుమేనియా వైపు పురోగమనము సాగించి జకోవినా రుమేనియా సరిహద్దులకు ౧౦ మైళ్ళ దూరములో యున్నారు. ఏను నీకోలేటి ఆక్రమించుకొనుచు పట్టుకొన్నారు. ... ౧౦ మైళ్ళదూరములో కోనోయ్ సైన్యాలుగూడా యుద్ధముసాగిస్తున్నవి. జర్మనుల రక్షణయుద్ధము సాగిస్తున్నారు.

జపాను దుర్గ శ్రేణులకు నష్టము

జపానుకు ౧౫౦౦ మైళ్ల దక్షిణముగా యున్న పాలావ్ ద్వీపములపై అమెరికనులు బహుప్రబలమైన దాడిసలిపినారు. ఈస్టిండీసు నుండి జపానువరకు యున్న ద్వీపదుర్గ శ్రేణిలో యిదే ముఖ్యమైనది. అమెరికా యుద్ధనావలు దాడిసలుపుతూ ఉండగా, జపాను నావలు పాలావువద్ద పారిపోయెను. అమెరికా విమానాలు ఒక్కటైనగూడ విమాన దాడి సలిపినవి.

జపాను రష్యాల ఒడంబడిక

రష్యా మరియు జపానీయ ప్రభుత్వాలు ఒక ఒడంబడిక చేసుకొన్నవి. దాని ననుసరించి జపానువారి నూనె మరియు బొగ్గు ఉత్తరసఖాలీన్ ప్రదేశములో యున్నదానిని రష్యనులకు యిచ్చివేయునట్లు ఒప్పుకొనబడినది. దీనివల్ల రష్యా వారికి గొప్ప అనుకూలములు కలుగగలవు.

తెనుగు కంపోజిటరులు కావలయును

పనినిబట్టి నెలకు ౪౦ రూపాయీల వరకు జీతము ఇయ్యబడును.

వార్ఫెడల్ మిషను పై ప్రింటు చేయగల మిషన్ మన్ కావలయును.

తెనుగు, ఇంగ్లీషు ప్రూఫురీడరు కావలెను పనినిబట్టి జీతం.

గోలకొండ పత్రికాలయం

తహసీల్దారుల మార్పులు

హైదరాబాదు ఎక్స్ట్రార్డినరీ గెజెటు ౧౩౫౩ ఫ వ్యవస్థాపనానుసరించి యీక్రింది తహసీల్దారుల మార్పులు చేయబడుచున్నవి.

౧ షోలాపూరు తహసీల్దారు గణేశరావు గారిని పర్భణి తాలూకాకు ... షాపూర్ తహసీల్దారు హనుమంతరావు గారు అమరాబాదు తాలూకాకు ౩ పర్భణి తహసీల్దారు మహమ్మదు సిరాజుద్దీన్ గారిని షోలాపూరుకు ౪. అమరాబాదు తహసీల్దారు సయ్యద్ మొహియుద్దీన్ ఖాదరీ గారిని షాపూరు తాలూకాకు మార్పు జరిగినది.

సరసింగ రావు పోభార్ అను గుల్బర్గా విద్యార్థి నెలకు ౨౦౦ ల అద్దెకు ఇచ్చి ... తెలుపబడినను ... పోలీసువారు పట్టుకొనిరి. కోర్టు వారు ౫౦౦ రూ. జమానతుపై వదలిపెట్టిరి.

... ...

ఖుతుబుద్దీన సాహెబుగారు మహబూబునగరు మొదటి తాలూక్దారు పదవిలో ప్రవేశించిరి. సాత తాలూక్దారు గారు కోర్టుయొక్క అధ్యక్ష పదవిపై వెళ్లినారు.

... ...

బీదరు జిల్లాలలోని నాలుగు గ్రామాలలో ప్లేగు ప్రారంభమయినది. అందుచేత ... మల్లేగాం, ... ప్లేగుబాధిత స్థలాలని హైదరాబాదు ప్రభుత్వమువారు ప్రకటించినారు.

... ...

గుల్బర్గా జిల్లాలో ... ఆయన కిషన్ రావు అనేవారు హైదరాబాదు రక్షణ సూత్రాలను ఉల్లంఘించినారు. ... ౧౦౦౦ రూపాయల జరిమానా ... కోర్టు తీర్పు చెప్పినారు. ఆతడు ... ౧౦౦౦ రూపాయీల జమానతు ఇచ్చినాడు.

... ...

ఆర్థిక చిత్తుశాసనమా సంగీకరించుట పాపం?

కొత్తఢిల్లి మార్చి ౩౧

సెంట్రల్ కౌన్సిల్ సభలో సైన్యాయుగారి సిఫారసులతో ఆర్థిక చిత్తుశాసనాన్ని ప్రవేశపెట్టినారు. దీనిని ప్రతిఘటించుచూ పి. ఎన్. సప్రూ గారు యిట్లు ప్రసంగించిరి. మారు భారతీయుల పక్షమున ... కాంగ్రెసువారితోగూడా కలిసి ... భారతీయులకు ... ప్రభుత్వం భారతీయుల సమస్యలను ... దేశము స్వాతంత్ర్యము ... ఈపరిస్థితులలో ఆర్థిక చిత్తుశాసనము ... పాపము అగును.

ఇటలీపురోగమన తృప్తిగా లేదు

కామన్సు సభలో మార్చి ౨౯వ తేదీన చర్చిల్ గారు మాట్లాడుచు యిటలీ యుందలి మిత్ర మండలి పురోగమనము చాలా అత్యంత తృప్తి కరముగా యున్నదని చెప్పవలసి వచ్చినది.

ఈరాని సంస్కృతిసంఘము

ఈసంఘము హైదరాబాదుకు గతవారము వచ్చియుండెను. వీరిని మ. ఘ. వ. నిజాం ప్రభువు గారు దర్శనమిచ్చి దయతో ఆదరించిరి. శ్రీవారి మెహర్బానీ ... నిరాడంబర జీవితమునకు ... సంఘమువారు మిక్కిలి ఆశ్చర్యపడి ప్రశంసించిరి. ప్రభువుగారికి సంఘాధ్యక్షుడును ... పద్యముల చేత రచియింపబడిన కొన్ని గ్రంథములను సమర్పించుకొనిరి.

హైదరాబాదునుగురించి తమ యభిప్రాయము లిచ్చుచు, ఈ నగరము తమకు అన్ని విధముల ... యున్నదని యు, యిచ్చటి ఉస్మానియా విద్యాపీఠము, నిజాము యా విద్యాపీఠము, యునానీ వైద్యాభివృద్ధికై ఒక కాలేజీ, వైద్యశాల ప్రశంసార్హములని యువన్నిగూడా మాంచవముంచు ఈరానుకు ఇండియాకుమధ్య కలుగనున్న స్నేహ సంబంధములకు సోపానములని తెలిపిరి. ఈసంఘము వారు శ్రీ. ఘ. వ. బీరారు యువ రాజు గారిని దర్శించిరి. సంఘముయొక్క అధ్యక్షుడు ... అలీ అస్గర్ హిక్మత్ గారు స్థానిక పత్రికాధిపతులయొక్క విశేషములయొక్క యొక్క సమావేశమును ఏర్పాటుచేసిరి. ఈరాను వందలి పత్రికలు, విద్య మరి శాసన అభ్యుదయ విషయములను తెలియపరచిరి. యీరాను యిండి యాలమధ్య సాంస్కృతిక ... హైదరాబాదు పత్రికాధిపతులు తోడ్పడవలెనని కోరిరి. వారికి హైదరాబాదు పత్రికలతరఫున జవాబిచ్చుచు ... పత్రికాధిపతులు ఖాజీ అబ్దుల్ గఫార్ గారు కృతజ్ఞతలు తెలుపుచు ఈసంఘమువారికి సఫలతకై అన్ని విధముల తోడ్పడగలమనిరి.

వితంతు వివాహము

మెం. ఘటుకేశ్వరము

స్వ. సం. మాఘ శు ౭ సోమవారము మహావైభవముతో జరిగిన వివాహమునుగురించి తా ౧౫ అర్ధవారపు సంచికలో గోలకొండపత్రికలో వ్రాసిరి. అట్టివివాహము అబద్ధమని మెం. అర్రూరు గోవిందరెడ్డి వనపర్తి అమీన్ గారు వ- వారిఅన్న చెన్నారెడ్డి కంపోండరుగారు మెం- కొలిగొండ ముకాము పోయి జాస్తి రాంరెడ్డిగారు అయిన మామామ గారితో కొన్ని రూపాయలు తీసుకొని బిడ్డ వెంకటమ్మకు వివాహము కొండల్ రెడ్డితో కానట్లు అనిపించి మళ్ళీ యస్ ఏ-యం-యల్- బి.ఎ. పాసుఅయిన పిల్లవాని వెతకి పెండ్లిచేస్తాము అని జాస్తి రాంరెడ్డిగారిని నగరము తీసుకవచ్చి బీమస్- రెడ్డిగారి యింటిలో ముకాం చేసి యిటువంటి పాపపుగంతలు మొదలుకొనినారు-కృ రెడ్డిజాతిలో లోగవితంతు వివాహములేక పోవుంటెను- యిప్పుడు కొన్ని గ్రామములలో వితంతువివాహములుజరిగెనుకాని యిప్పుడు క్రొత్తగా ద్వితీయ వివాహభర్త యుండగా తృతీయ వివాహము రెండ్లుజరుగుచు పెద్దలు ఆలోచించగలరని ప్రార్థన. మరియు వెంకటమ్మ నాతో వివాహముచేసుక ౫, ౧౦ రోజులు నాతో సంసారం సుఖించెను. రా. మా మామగారువచ్చి ౧౫ రోజులలో తోలించగలనని వెంకటమ్మఅయిన నాభార్యను తీసుకవెళ్లెను.

ఇట్లు
కొండల్. రెడ్డి
పాత్ మొకాం హైదరాబాదు

మ. ఘ. వ. నిజాం స్టేట్ రైల్వే

నోటీసు

కొద్దిదూరములకు గుడ్సుపంపే దానికి నిర్బంధములు

వాగనులు దొరకటము చాలాకష్టమైనందువల్ల అడిగినవారికందరికీ వాగనులు యిచ్చుటదుర్లభము. ఈపరిస్థితులలో అత్యవసరమైన ఉపయోగానికే వాటిని ఉపయోగించేటట్లు జాగ్రత్త తీసుకోనవలసియుంటుంది. కొద్దిదూరములలో యుండే స్టేషనులమధ్య వాగనులు ఉపయోగించుటవల్ల, సరుకులు తీసికొనిపోయి నకాలముకంటే అచట వాగనుల ఖాళీచేయుటలో ఎక్కువకాలము వృథా అగుచున్నది. చాలా ప్రదేశాలలో రోడ్డుద్వారా తీసుకొనిపొయ్యే అనుకూలము లున్నవి.

కనుక అందరికీ తెలియపరచేదేమంటే. ప్రత్యేకపరిస్థితులుంటేనే తప్ప 50 మైళ్ళకు లోపలయుండే స్టేషన్లకు వాగనులు సప్లయిచేయడములో ప్రాధాన్యత చూపబడదు. అవసరములను-ట్టి పూర్తిగా సప్లయిచేయబడక పోవచ్చును కదా ఆలస్యముగా ఏర్పాటుచేయబడవచ్చును.

చీఫ్ కమర్షియల్ మేనేజరు

గోలకొండ పత్రిక

తారణ సం॥ర చైత్ర శు॥ ౧౦ సోమవారము

ప్రజా సేవకులు?

ప్రజాసేవకులెవరు? అని హైదరాబాదు రాష్ట్రములో కానీ బ్రిటిషిండియాలో కానీ విచారించితే ప్రజలిట్లందురు. "జీతముబత్తెము (భత్తా) లేక, తమ పనులను వదలుకొని, కాలహరణము చేసుకొని, కూడు గుడ్డను, సౌఖ్యమును కోలుపోయి, ద్రవ్య నష్టమునుపొంది, స్వార్థమును త్యజించి, కొన్ని సమయాలలో ఉత్సాహాధిక్యము చేత జెయిళ్ళలో నిర్బంధింపబడి, ఇతర సమయాలలో ఛాయాదేవులవలె తాము జీతమియ్యకున్నను తమవెంట సీ. ఐ., డీ ఖుఫ్యా, చారులు అనుపేరుగల గూఢచారులచే వెన్నంటబడి, ప్రజలకు సేయువారే ప్రజాసేవకులు" అని అందరున్నూ నిర్వచనము చేసితీరుదురు.

అయితే ఇంగ్లీషులో "Your most obedient servant" తమ యొక్క బంహిష్ఠ (అత్యధిక) విధేయ సేవకుడు" అని పలుమారు సంతకము చేసుకొను వారెవ్వరండీ అని ప్రజలు ఆశ్చర్యముతో విచారించవచ్చును వారు రు. ౨౦౦౦ నెలజీతాలుపొందే కలెక్టర్లు, జడ్జీలు, ౧౦౦౦రూ నెలజీతంపొందే జిల్లా "సూపరింటెండెంటులు" ఇంజినీర్లు, ఇంకా తక్కువజీతాలుపొందేయితర ప్రభుత్వాధికారులు అని గ్రహించవలెను.

మరి ఇంకోమాట. వారంతగొప్ప జీతాలుపొందినా మీ బంహిష్ఠ విధేయ కింకరులము అని యెంతో వినయంగా వ్రాసుకొంటారుకదా! అట్టి "మహావిధేయ"కింకరులను జూచి రైతులు, వర్తకులు, ప్రజలు అందరున్నూ గడగడ లాడిపోతారెందుకు? నౌకర్లను చూచి యజమానులు భయపడుట కలికాలవిశేషాలలో ఒకటియా యేమిటి?

కాదు! అది విలాయతీ ఆచారం. ఇంగ్లాండునుండి మనకు ఎన్నో మంచి చెడ్డ వస్తువులు దిగుమతి అవుతూవచ్చినవి. ఆ దిగుమతులలో ఈ మహావిధేయకింకర సమాసమొకటి ఆదిఆచారానికి వ్రాస్తారు వ్యవహారములో వారు ప్రజల యజమానులు. వారికిన్ని ప్రజలకున్నూ చాలాదూరము తెల్లవారైతే వారు ప్రజలతో సంబంధముండనివారై యుందురు. నల్లవారైతే వారిజీతం హెచ్చేకొద్ది వారు తెల్లదొరలను అనుకరింతురు మన దేశములో సర్కారీనౌకరీలను గొప్ప సంపాదన స్థానాలుగా భావింతురు. అందుచేత నేఅందరున్నూ నౌకరీ ఏమవునే చదువుతారు.

అట్టి చదువులలో ఇండియన్ సివిల్ సర్వీసు ఒకటి. అది ఇండియన్ కాదు సివిల్ కాదు సర్వీసు కాదు అని ఎవ్వరో "విట్" [చమత్కారము] చేసియుండిరి. దాని పరీక్షలు ఇంగ్లండులో జరుగును. అనగా మన దేశమందలి లక్షాధిపతులే దానికి కూర్చొనవచ్చును దానికి బి ఏ, ఎం ఏ, లే తెలియదు. మరిదానికి ౨౪ ఏండ్లలోని పడుచు వారే పోటీచేయవలెను. ఇట్లు కావున్నో చెక్బందీలు చేసినారు ఎందుకొరకు? వీరైనంతవరకు కొద్దిమంది నే అందులోను కొనుటకు!

మన హైదరాబాదు సివిల్ సర్వీసు అట్టిదే దానిలోనికి నెటివరకు ఇక్కడి హైదరాబాదు హిందువులే తీసుకోబడినారు కారణం ఏమంటే వారికి ఉర్దూ ముల్కీ భాషలు వచ్చినట్లుగా రాదని అంటారు. ప్రజలకు ఉర్దూరాదు. హై. సివిల్ సర్వీసు వారికి ముల్కీభాషలురావు. వారియుద్యోగము రైతులతో సంబంధించినది అట్టి సివిల్ సర్వీసువారికి వ్యవసాయం తెలియదు! ఎవ్వరో ఒక తాలూకాదారు ఎన్నడో ఎవ్వరితోనో "ఆముదం చెట్లను ఎట్లాగిస్తారు" అని అడిగెనని వినియుంటిమి. శ్రీవారు ఆబ్కారీ యీతచెట్లను చూచి ఆముదము 'చెట్ల'కున్నూ అట్టి ఆపరేషనే జరుగుతుందని తమ దివ్య మేధస్సుతో ఆలోచించినట్లున్నది.

హైదరాబాదు సివిల్ సర్వీసు విద్యార్థులకు గతవారము మహామాత్యులగు శ్రీఛత్తారీనవాబు సాహెబుగారు గుర్తులు నీతిని ఉపదేశించుచు "మీరు ప్రజల సేవకులు. మీరు ప్రజాసేవచేయువారి సహకారం పొందుచుండవలెను" అనిబోధించినారు. ఈ బోధను ఇంతకుపూర్వముకూడా జన్మతువలంకరించిన జనాబు సర్ అక్బర హైదరీగారున్నూ పలుమారు చేసియుండిరి.

యథార్థమేమనగా హైదరాబాదు రాష్ట్రములోమాసంఅధికారంగలవాడు మణుము బంగారుకలవాన్ని చాలాచిన్న చూపుతో చూచుట పరిపాటియై పోయినది. గిర్దావరు గ్రామాలపై వెళ్ళినాడంటే లక్షాధికారులగు సాహుకార్లు వేయెకరాల భూస్వాములగు గామ రైతులు గడగడలాడిపోతారు. పోలీసు మొహరిర్ వచ్చినాడంటే సగమూరు తలక్రిందౌతుంది. ఈచిన్న అధికారులు ప్రజాసేవకులేనా? తాలూకాదారులు రైతులతో వారిభాషలో ఎన్నడైనా మాట్లాడి వారిని సంతోషపెట్టినారా? ఏమహాశయుడో ఎన్నడో ఎక్కడనో చేసియుండవచ్చును. అది అపవాదప్రాయమే. అధికారులందందు లంచాలు రాష్ట్రములో తింటారనియు వాటిని నిర్మూలించుట కాలోచించుటకై ఏర్పాటు చేసినారనియు వింటిమి. ఇత్తెహాదువారున్నూ లంచాలు పెరిగిపోయినవన్నారు. కాని యీరెండు మూడేండ్లనుండియు లంచాల నేరాలపై ఎందరధికారులను ప్రభుత్వమువారు శిక్షించినారో తెలియదు- ప్రజలు లంచాలవిషయములో ఆరోపణ చేయలేదందురేమో? అంత ధైర్యము ప్రజలలో లేకు కారణమేమనగా వారు అధికారులను తమ ప్రభువులనుగా దొరలనుగా సర్కారుగా, మాబాపుగా, సర్వతంత్ర స్వతంత్రులుగా భావించుకొనుచున్నారు ఇప్పుడు మన మహామాత్య శేఖరులు అధికారులతో, మీరు ప్రజాసేవకులు సుమా అంటే ప్రజలు విను మాకెట్టిబంహిష్ఠ వినయ విధేయకింకరులోకగా అని దిగ్భ్రాంతులు కామానరు,

మన మహామాత్యులవారి యుపదేశము దివ్యమైనది దానిని అక్షరాలా అర్థముచేసుకుంటేగా, అమలు పెట్టించుట వారియొక్కయు వారి మంత్రివర్గము యొక్కయు విధియైయున్నది. నిజముగా అధికారులంతా మావినయవిధేయకింకరులే అని ప్రజలు చెప్పగలిగిననాడు ఈ [illegible] విజయవంతమైనది [illegible] [illegible] ఒక [illegible] ఫలమై యుండును.

ఉర్దూకు ప్రాణలింగం అరబ్బీ మరియు ఫార్సీ

(ను. ఘ వ. నిజాంగారి అభిప్రాయం)

ను ఘ వ నిజాంగారు ౨౫-౬-౫౩నాటి సుశేరక్కీ ఉర్దూ పత్రికలో మాతృభాషను నేర్చుకొను విధానమును గురించి ఇట్లు వ్రాసియున్నారు. "పరభాషను నేర్చుకొనుటలో మాతృభాషాపాండిత్యము మరచుకున్న ఎక్కువ కష్టమున్నది. పరభాషను కేవలం కాలక్షేపానికి పొందుటలో నేర్పవట్టుకాదు. దానిలో పరిశ్రమ లేఖకభావము వ్యవహారము యొక్క గ్రంథావలోకనము పత్రికా విశేషావలోకనము తెలియని పదాలను తెలుసుకొను పట్టుదల సదికారము జాగ్రత్త సాధించుట ఇట్టి యంగాంగములను సాధించనిదే ఒక వ్యక్తి ఆభాషను వశపరచుకొన్నవాడని పేరు పొందజాలడు. ఏవిధంగా పరదాటించుకొనుట లేక డిగ్రీపొందిన పిమ్మట ఆభాషను మూలలోవేయుట అంటే అది వేరేమాట- డిగ్రీలుపొందినను స్థిరముగా శ్రమించనివారికన్న డిగ్రీలులేని వారు శ్రమించినందున వారిలోని విజ్ఞానసామగ్రి యొక్కువగా వ్యక్తమగుట కొన్నిమారులు చూడనైనది. కావున ప్రతివారున్నూ శ్రద్ధా, పరిశ్రమలేని పరభాషను సాధింపలేరు ప్రపంచము అందరును అంగీకరించిన విషయము.

మాతృభాష మువ్వటులేదు. దానిలో పరజాతి పొందుటకు కొన్ని విషయాలవలెంబించవలెను పాండిత్యమును ఎవరం చేసేవారు సంపాదింపకొనజాలరు

నిజము చెప్పవలెనంటే ఉర్దూ పాండిత్యము యొక్క ప్రాణము తనలో ఫార్సీ అరబీపదాలు చేరుటలోనే కలదు. అవిలేకుంటే పని సాగనేరదు. అవిలేకుండా పతితమైనట్టి జనసామాన్యపు భాషను మాట్లాడుట సులభమైన పని కాని అట్టిభాషకు పండితుల వద్ద ఏమిన్ని గౌరవము ఉండనేరదు.

రెడ్డిహాస్టలు రజతోత్సవము

అదిలాబాదు నుండి ప్రోగయిన విరాళములు:—

రు-౨౫ మ.రా. భోజారెడ్డిగారు వకీలుఅదిలాబాదు
రు-౨౫ ,, రామరెడ్డిగారు బంజర్ దారు
రు-౧౫ ,, వ్యాఘ్రేశ్వరుడుగారు
రు-౧౫ ,, వాలారాంరావు బి ఏ
రు ౧౫ ,, నరసింహారావుగారు
రు- ౫ ,, వేణుగోపాల్ రావు
రు-౧౦౦ మొత్తము

హైదరాబాదు నగరములో .—

రు-౨౫ మ రా శ్రీ రామరెడ్డిగారు, దేశముఖుపల్లి
రు-౨౫ వెంకట కొండారెడ్డిగారు, అంకోలా
రు-౨౫ మొసలి పాడిరెడ్డిగారు.
రు-౨౫ చుప్పులపల్లి బుచ్చా రెడ్డిగారు
రు ౨౫౦. మొత్తము వసూలైనది

మానుకోట తాలూకా నుండి మరా శ్రీకొండపల్లి వెంకటరెడ్డి దేశముఖు గారిద్వార ప్రోగయిన విరాళములు,-

రు ౨౫ మ రా శ్రీనాయని రామచంద్రా రెడ్డిగారు దేశముఖు
రు ౨౦ జగన్నాథరెడ్డి
రు ౨౫ కనిసెట్టి పురుష్యగారు బంజర్ దార్.
రు ౧౦ పబ్బరాజు వెంకటప్పా రావుగారు మన్నెగూడెం.
రు ౧౦ కనిసెట్టి నారాయణగారు, కొండపల్లి
రు ౧ రామర్మంగారు దేశముఖు మన్నెగూడెం
రు ౧౦ లింగాల జనార్దనరెడ్డిగారు దేశముఖు
రు ౧౧౦ మొత్తము.

హైస్కూలు అహ్వానసంఘ పక్షమున కృతజ్ఞత

ఆర్ దామోదర రెడ్డి.

భారతదేశపు జిల్లాలో [illegible] గారు మహారోజు మొదటి దినము అగ్నిప్రమాదము జరిగినందున ౧౨౦ గృహములు తగలబడినవి. [illegible] గృహములు లేక [illegible] [illegible] సష్టము సుమారు రు ౧,౨౦౦౦ లు ఉండునని అంచనా వేయబడినది.

కామారెడ్డి ఛాలెంజికి జోహార్'

౧౩౪౮ ఫ లో ఆరేడుగ్రామములనన జరుగవలసినట్టి—ప్రభుత్వమువారు అంగీకారమును దయచేయునవసము ఆగిపోయినట్టి— నల్లగొండజిల్లా రైతు మహాసభయొక్క ఆదాయవ్యయముల లెక్కలను, నాలుగేండ్లయిన తరువాత, ఈవారములో అచ్చొత్తించి ప్రకటించిన, ఆహ్వానసంఘాధ్యక్షులగు ఆరుట్ల లక్ష్మీనారసింహారెడ్డిగారు, కార్యదర్శి జి. గోపాలరెడ్డిగారు ఆహ్వానసంఘసభ్యులు రావి నారాయణరెడ్డిగారు దేశముఖులందరి ప్రశంసకు పాత్రులగుటలో సందేహముండనే ఏమాత్రము ఉండదు ఆసలే ప్రకటించక ఊరకుండుటకంటె ఆయుదేండ్ల కానవచ్చినదైనను ప్రకటించటము మంచిదనికాదా?

* * *

"ఆలస్యంఅయినదేమి? ఆని కొందరుప్రశ్నించుతారేమో? ఇదేటి అన్యాయం! సభకాలాలదని తెలిసినతరువాత ఇప్పటివరకు గడచినకాలము ఏపాటిది? నాలుగేండ్లేకదా, ఉదారభావములు, విశాలదృష్టియు లేని వారికి నాలుగైదు సంవత్సరములంటే దీర్ఘకాలముగనె కనుపడును కాని ఒకజాతి జీవనములో— యొకొకరిమాట యెందుకు? —నిజాం రాష్ట్రాంధ్రులనగు మనజాతి జీవితములో—అయిదేండ్ల లెక్క యెంతటిది? వ్యక్తులకిది దీర్ఘకాలము కాని జాతికి దీర్ఘముకాదు.అంతరాత్రియు దృష్టికి విచారించిరిమా ఆయిదేండ్లు ఆయిదు దినములతో సమానము. ఇట్టిస్థితిలో ఆయిన ఆలస్యమెంతపాటిది? అత్యల్పము!

* * *

అసలు ఇటువంటిలెక్కలు ప్రకటించకపోతే యేమిటప్పు? "ప్రస్తుతము దేశాభ్యుదయమునకై పాటుపడుచున్న కమ్యూనిస్టుల"పైన— "తమ సర్వస్వమును ప్రజాక్షేమమునకై యర్పించి పని చేయుచున్న కమ్యూనిస్టుల"పైన ఈ లెక్కలు ప్రకటించవలెనునకు దుష్ప్రచారము చేయుచున్నారు కనుక శ్రీయుత్తులిట్టి లెక్కలు సిద్ధపరచి అచ్చొత్తింపవలసి వచ్చినది! అంతే తత్వము చూచిందిమాది లే! ప్రజాభివృద్ధికొరకు మహాసభలకొరకు పోగుజేయు ద్రవ్యముల లెక్కలు ప్రకటించవలెనని ఏశాసనములోనైనా ఉన్నదా? ఏనియమావళిలో గాని, ఏవనియమముల గాని కార్యకర్తలపైన ఇట్టినిర్బంధము విధించబడియున్నదా? న్యాయశాస్త్రవేత్తలు, ప్రజాకార్య తత్పరులు ఎవరైనా చూపండి చూతాము! ఇట్టిద్రవ్యము వేలకువేలు వసూలుఅయినస్థితిలో, లెక్కలు ఒక మక్కా అయినా ప్రకటించకుండా ఉన్న మహాకార్యకర్తలు ఎందరులేరు? వారందరికి ఏమి దుష్కీర్తి వచ్చినది? వారికిలేఅపవాదు కిందే విధించినది! నల్లగొండజిల్లా రైతుమహాసభాహ్వాన సంఘమువారికి అట్టివారి నిదర్శనములు పనికిరావా? వ్యవహారము జరుగనియ్యండి చూతాము!

* * *

లెక్కలు యథార్థమైనవి. వీటిలోతప్పులు లేవు, కల్పనలు లేవు. దుర్వ్యయము లేదు! మోసమునకు లేదు! లెక్కలఆడిటు చేయించలేదు! చేసినామని ఆడిటు ధ్రువపత్రిక లెక్కలతో ప్రకటించలేదు ఇదే కొందరు దుష్ప్రచారకులు ఆక్షేపింతురేమో? అసలు ఆడిటుఅనే దానిఅవసరమేమి? లెక్కలువ్రాసినయుంచినవారి యోగ్యతయందును శ్రద్ధయందును నమ్మకము లేకపోతే కదా. "ప్రస్తుతము దేశాభ్యుదయమునకై పాటుబడుచున్న వారు- తమసర్వస్వముచు ప్రజాక్షేమమునకై అర్పించి పనిచేయుచున్న వారి దస్కతులతో వెలవడుచున్న లెక్కలను వేరే ఆడిటుతో పనియేమి? ఇక మెరిగిన బ్రాహ్మణునకు జందెమెందుకండీ!

* * *

ఆడిటులేకపోతే, లెక్కలలో పొరపాట్లు కలుగ వచ్చునంటారేమో? పడికట్టే యెనుకొండాము అంతమాత్రమున వచ్చులోపమేమిటి? సదరు మొత్తము వసూల్లు, రు ౫౩౪-౧౫-౦ అని యున్నది, కాని విడివిడిగా చూపబడిన చిన్నమొత్తములను కలిపినట్టయితే అంతకుతక్కువచ్చుచున్నదన్నొక రైనారంటారేమో? న్యాయముల ముత్తుముల విషయములలో కూడా ఇట్టిపొరపాట్లు స్పష్టముగానున్నవని ఎవరైన అనవచ్చును ఉండేమాటే, ఇటువంటి అచ్చుతప్పులు పడనిలెక్కలు అసలు ఎక్కడా ఉండవు! తప్పు కానవచ్చినచోట నల్లా అది అచ్చుతప్పుచు కొంత సరిపోవును! కావలసిందేమిటి?

* * *

కొన్ని పద్దుల వ్యయములలో బహుళ్యమైనవి ఉన్నవి అవి వసూలు చేసికొన్నారా లేదా అని కొందరు ప్రశ్నిస్తారు ఉదాహరణములు చూపుతారు. ఏమనగా ౧౩ రైతు ౧౩౪౮ నాడు "శ్రీ" బద్దం యెల్లారెడ్డిగారికి బకాయి రు ౧౦-౦-౦-ని, "స్టేట్ కాంగ్రెసుకు చేరిబకాయిగా స్వామి రామానంద తీర్థ" గారి ద్వారా అందజేసినవి రు ౨౫-౦-౦ అని (౧౩-౩-౪) అని ౧౫ బకాయి నాడు "ప్రచారకొరకు బకాయాలు రు ౧ ౧-౦ అని ఇక్యాంకలు; ఇటువంటి చిన్నవిషయములలో బాకీలు వసూలు చేసికొనకపోతే వచ్చిననష్టమేమి వుండేది? వాపసు అవసరముతో [illegible]

రు ౧౩-౧౧-౦ అని వ్యయములో ఉన్నది కదా. సామానుఉమ్మకుంటే వచ్చినద్రవ్యము ఆదాయములో చేరలేదా, వ్యయములో ఎక్కడైనా రని ఎవరైనా ఆక్షేపిస్తారేమో? ఇటువంటి బారీకీలుపోతే ప్రపంచములో ఏమిపని సాగుతుందండీ. ఆదాయములో వేస్తేనేమి వ్యయములో వేస్తేనేమి ఆపాటి మొత్తముదేశము పైకము దేశములోనే ఉన్నది. పరదేశీయు లెవరైనా తీసికొని వెళ్ళిరా?

* *

నల్లగొండజిల్లా రైతుమహాసభకోసం సమకూర్చినపోగు చేసిన ద్రవ్యశేషము మహాసభ జరగపోతే రైతుల ప్రతినిధులకు కావలసిన పెద్దైన పనిఖర్చు చెయక, సంబంధంలేని యితర కార్యములకెందుకు ఖర్చించవలెను? అని ఎవరైనా అడగవచ్చును: ఎక్కువభాగము ధనమూరైలు ప్రయాణములకు, బస్సుల బండ్లకిరాయిలకు రైతు సేవకుల, రైతు నాయకుల భోజనముల కొరకు ఖర్చైనది ఇవిపోగా, మేముగా ఖర్చైనపైకములు ఏమంటే, "కాంగ్రెసు నాయకులను కొనుపోకకు వచ్చినప్పుడు ఆయినఖర్చు" రు ౧౩-౬-౧ వేసవి విద్యాలయము (ఈ విద్యాలయము సాగలేదు) కొరకు రు ౨౭-౦-౬, కామారెడ్డి నాయకులగు షేఖుఅబ్దుల్లాగారిని కొలనుపాకకు తెచ్చుటకు పోటాయిచార్జీలు ౨౫ శ్రీ స్వామి రామానందతీర్థ గారికి పంపినారా యన్గ రెడ్డిగారి ద్వారా రు ౧౦౦-౦-౦లు ఇచ్చేది గా: రైతుమహాసభ చందాలపైకము ఇటువంటి విడదీయవలసిన వ్యయం అక్రమము, అసంబంధముగానే వారి తర్కము పరిగణించ దగినది!

* *

మిగిలినద్రవ్యము ఎట్లో ఉపయోగించుకోవలెను! అనే ఆలోచనతో అక్కడ ఉండిన 'రు ౨౬-౧౪-౦ శ్రీ రఘునాథరావుగారియొద్ద నిలువ' వీరు కీర్తిశేషులైరెండుసంవత్సరములు కావచ్చినది, దీనిగురించి ప్రసక్తి ఉండవలసినపనిలేదు. ఇదిపోగా రు ౩౧-౮-౮ శ్రీఅచ్యుతసింహారెడ్డిగారియొద్ద నిలువ" వీరే ఆహ్వానసంఘాధ్యక్షులు. ఇదేపాటిమిగత దీనిని ఏసంవత్సరములోనైనా వడకేసిచేయవచ్చును. నల్లగొండ జిల్లా రైతుమహాసభాకథ సమాప్తము! శ్రీమద్రమారమణ గోవిందోహరి!

* * *

చెప్పినట్టిదట్టిత్తే, అంతా అరువూర్ల రూపాయలకంటే తక్కువమొత్తపులెక్క, దీనికొరకు ఎన్నోపాట్లు ప్రశ్నలు వేయుట! ఎందరో మహా నాయకులు కార్యకర్తలను కఠినముగా ఆడుకొనుట! వృథాప్రయాసము!! నాయకులిట్టి చిన్నసంగతుల వైపు శ్రద్ధచేయరాదు కార్యకర్తలైన ప్రతివారిని గౌరవించవలెను. తప్పులున్నాసరే నిందించకూడదు ఆక్షేపించకూడదు! "ఉదార చరితానాంతు, వసుధైవకుటుంబకం" అనుకొనవలెనుకదా!

నల్లగొండ

ఉగాది సభ

ఈరోజు 'శ్రీ వైదికాంధ్ర బాలికాపాఠశాల' యందు బి వెంకటనరసింహారావు వకీలుగారి అధ్యక్షతలో సభ జరిగింది పలువురు పురప్రముఖులు సభలో పాల్గొన్నారు. ప్రార్థనానంతరం శ్రీ వెంకటసుబ్బరామయ్యగారు పంచాంగశ్రవణ మొనర్చినారు. తరువాత క వెంకటరామారావు వకీలుగారు ఉగాదినిగురించి చర్చించుచూ ప్రకృతినియమతయు పాతఆకులను వదలి క్రొత్తఆకులను తొడుగులాగున మనముందరగము పాతభావాలను వదలి కొత్త భావాలు కలిగియుండాలన్నీ, కె. వెంకటరామారావు వకీలుగారు భావపూర్ణమై అత్యంతా దర్శకరములు పంచాంగ ఫలితములను వ్రాసి చదివినారు.

ఆంధ్ర మహాసభ అభిమానులతో విజ్ఞప్తి

నల్లగొండజిల్లాయందు పదకొండవ ఆంధ్రమహాసభ జరుపుటందర్శ్యము గో ప్రస్తుతమహాసంబంధము మూమిరియు కొత్తచట్టములచే యొర్పడిన తీవ్ర పరిస్థితులవల్లను తాత్కాలిక ఆహ్వానసంఘము ఇతరజిల్లాలలోకూడ ఆర్థికసాహాయ్యము తీసుకొని మహాసభను జయప్రదముగా నడపించుటకు తీర్మానించినది

ఇతరజిల్లా దేశభక్తులు కూడ ఆంధ్రమహాసభ జయప్రదముగా జరిపించుటకు తమపైకూడ బాధ్యత కలదని గ్రహించి ఔదార్యముతో ఆర్థికముగా ఇతరవిధంగను సాహాయ్యముచేయ ఆహ్వాన సంఘమువారు ప్రార్థించుచున్నారుమహాసభ మే ౨౧ ౨౨ తేదులందు భువనగిరి ముఖ్యస్థానమందు జరుపుటకు తాత్కాలిక ఆహ్వానసంఘమువారు నిర్ణయించినారు ఆహ్వానసంఘ కార్యాలయము నల్లగొండనుండి భువనగిరికిమార్చబడినది.

అరబ్బుల మండ [illegible]

[స్వ.వి.] మహబూబ్‌నగరం ౧౫-౫-౪౪ [illegible]

[illegible]

ఇదేరీతిగా [illegible] ప్రభుత్వము [illegible]

ఖమ్మం వార్తలు

(స్వ- వి)

ఖమ్మం జాతీయపక్ష [illegible] వివాహము [illegible] సూచించుచున్నది-

౧౧ మే ఉదయం వారి వివాహము ఖమ్మంలో జరిగినది [illegible] సందర్భములో యీ క్రింది సంస్థలకు [illegible]

ఆంధ్రబాలికా పాఠశాల ఖమ్మం		రూ ౨౫ లు
హరిజన సేవక సంఘము	...	... ౧౧...
విజ్ఞాన నికేతనము	...	... ౧౧...
విద్యార్థిసంఘము	...	... ౫ ..
జాతీయపక్షము	...	... ౧౫...
ఆర్యసమాజము	...	... ౫...
ఆర్యవైశ్యగ్రంథాలయము [illegible]	...	౧౧...
భారతీయ వైశ్య	[illegible]	... ౧౧...
[illegible] వైశ్య	[illegible]	... ౧౧...

[illegible] కృతజ్ఞతలు తెల్పిరి.

వరంగల్ సూబేదారుగారి ఔదార్యము

ప్రజాసంస్థలకు సహాయం

(స్వ- వి)

వరంగల్ సూబేదారుగారు [illegible]

ఆదర్శ వివాహము

[illegible]

డా. జె. సి. ఘోష్, ఎం. ఎ

[illegible]

ఆయుర్వేదశాస్త్రి, భాగల్పూర్ కాలేజీలో పూర్వపు రసాయనిక శాస్త్రాచార్యులు

ప్రకటన

15-1-1944 నుండి [illegible] మెడికల్ [illegible] వారిని మద్రాసు రాష్ట్రానికంతకు [illegible] ఏర్పాటుచేసినామని సంతోషముతో తెలుపుచున్నాము.

[illegible]

మృతసంజీవని	11 ఔన్సులు	3-0-0	[illegible]	8 ఔన్సులు	1-8-
మృతసంజీవని	22 ,,	5 8-0		16 ,,	2-13-0
[illegible]	1 సేరు రు 6 అర్థసేరు రు 3			24 ,,	4-2-0
	పావుసేరు 1-8-0				

[illegible] 3 ఔన్సులబుడ్డి 1-2 0. 16 ఔన్సులు 2-0-0 24 ఔన్సులకు రు 2-14-0. [illegible] 6 నం॥ [illegible]

సాధనౌషధాలయము

ఢక్కా (బెంగాల్)

ప్రఖ్యాతివహించిన ఆయుర్వేదౌషధాలయము

ఆయుర్వేద ఔషధములు.

నమ్మకమైనవి, గుణవంతములైనవి దొరకును. 22 ఏ॥ అనుభవము [illegible] ఔషధములు, భస్మములు, ఆసవారిష్టములు, లేహ్యములు, తైలములు, చూర్ణములు వగయిరా సరసమైన ధరలకు లభించును. [illegible]

అన్నిచోట్ల ఏజంట్లు కావలయును.

ప్రధాన కార్యాలయము:— [illegible] గుంటూరు [illegible]

వరంగల్ జిల్లా ఏజంట్లు—సుభాను మెడికల్ స్టోర్సు రామన్నపేట, వరంగల్

సికింద్రాబాద్ ఏజంట్లు— పి. రామకృష్ణయ్యగారు 2922, నాలాబజార్ సికింద్రాబాదు

చర్మిలా, కాన్వెంట్ స్టాలిక్

[illegible] చుట్ట [illegible] అలవాటు.

హైలైఫ్ కరోనా

[illegible] చుట్ట. దీనిని వాడండి.

స్వామి సన్సు

అబిడ్ రోడ్ — హైదరాబాద్-దక్కన్

[illegible] నాటకములు-కథలు

[illegible] 11 నాటకములు, [illegible]

ప్రదర-సుధారిణి (స్త్రీలకు వరప్రసాదిని)

[illegible] తెలుపు, ఎరుపు, పచ్చని ప్రదర సంబంధములకును రామబాణము. నూతనముకాక పురాతనవ్యాధినికూడ గ్యారంటీగ కుదుర్చును. [illegible] వెల రూ. 2-8-0

పుష్టి సుధాచూర్ణము

మూత్రములో లేక స్వప్నములో వీర్యము పోవుచున్న [illegible] ఎటువంటి పలచని ధాతువునుకూడ కుదిర్చి గట్టిగాచేయును. సంభోగ సామర్థ్యము లేనివారికి యిది అమృతమువంటిది. వెల రూ. 2-8-0

ప్రాణనాథ పాకృసీ

ఏజంట్లు— నలినీకాంత్ అండ్ బ్రదర్సు

2199. [illegible] సికింద్రాబాదు,

మీకు

రాతబ్ కార్డు దొరికిందా?

మీ బంధువులకు, పొరుగువారికి, స్నేహితులకు, ఇతరపరిచయులకు ఈ ప్రశ్న వేయండి. ఒకసారి దొరకకపోతే వెంటనే వెళ్ళి తెచ్చుకోవలసినదని సలహాయివ్వండి. ఎందుకనగా ౧౩౫౩ ఫ. తీర్ ౧౪ తేది అనగా ౧౯౪౪ మే ౧౯వ తేది శుక్రవారమునాడు రాతబ్‌బందీ (రేషనింగు) ప్రారంభమౌతుంది. ఈతారీఖు తర్వాత రాతబ్‌బందీ లేకుండా ఆహారదినుసులు దొరకవు.

హైదరాబాదునగరము రాతబ్‌బందికి సంబంధించినంతవరకు ౯ భాగములు (హల్కాలు) గా విభజింపబడినది. ప్రతి భాగములోను ఒక రాతబ్‌బందీ ఆఫీసు ఉన్నది. ఈ ఆఫీసుల పత్తాలు ఇవి.

1. లింగంపల్లి (కీ. శే. నవాబ్ ముక్రరంజాలా దేవిడీ)
2. నామాజిగూడెము (లియాఖత్ జంగ్ బహదూర్ ఇంటియెదురుగా)
3. చిరాగ్ అలీగలీ (వెంకటేశ్వ- రేడియో స్టేషను ఎదురుగా)
4. బారాదరీ గోషామహల్ (ఫ్రీమేసన్ లాడ్జ్)
5. బీబీకా అలావా (బీబీసాహెబు బంగ్లా)
6. దూద్‌బావ్లీకా దర్వాజా (లలితాప్రసాదుగారి యిల్లు)
7. మొగల్పురా (కీ. శే. ఇన్తెజాబ్‌జంగుగారి దేవిడీ)
8. ఖిలా మొహమ్మదునగరు (కర్నల్ సయ్యద్‌గౌస్ అబూతాలిబ్ గారి యిల్లు)
9. లాలాగూడా (శ్రీ సమ్మద్దీన్ హైదరీగారి యిల్లు)

రాతబ్ కార్డు మీ హల్కాయొక్క ఏరాతబ్ దుకాణములోనైనా ౧౩౫౩ ఫ. తీరు ౧౩ వ తారీఖు (౧౯౪౪ మే ౧౮వ తేదీ) గురువారం లోపుగా రిజిస్టరు చేయించుకోండి.

హానిగలించు ఔషధాలనుండి జాగ్రత్త!

నిరపాయకరమై ప్రకృతిసిద్ధమైన "[illegible]" ఉపయోగించండి. దీనిని పైపూతగా ఉపయోగించినయెడల అన్నివయస్సులవారికి పుంస్త్వమును కలిగించి [illegible] జీవితమును సార్థకముచేయును ముసలివారలను యువకులుగా జేయును.

నెం. 1 బుడ్డి రు 3-3-0 స్పెషల్ బుడ్డి రు 5-0-0 [illegible]

కధియవార్ స్టోర్సు

[illegible] హైదరాబాదు, & [illegible] సికింద్రాబాదు

23 సంవత్సరముల పరిశోధనా ఫలితము

అనేకవేలమంది రోగుల మేహ - కుష్టు - బొల్లి - సుఖ - చర్మ వ్యాధులను గ్యారంటీగా కుదిర్చి అఖండ ఖ్యాతినొందిన —రెడ్డి అండు కో., వారితో మీ మీ రోగాదులను గురించి నేడేసలహా పొందుడు.

ఇట్లు,

రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)

బ్రాంచి:—

3560 కింగ్స్‌వే (కుష్టు, సుఖ, బొల్లి, చర్మరోగ చికిత్సానిపుణులు)

సికిందరాబాదు. [illegible] (గోదావరిజిల్లా)

[illegible] రసాయనము

[illegible] 30 సంవత్సరములనుండి [illegible] 2 పూటలలో ప్రత్యక్షఫలము [illegible] 40 దినములకు [illegible] 12 [illegible]

నపుంసకతైలం

[illegible]

1 సీసా రు 10 [illegible] 0-12-0

బంగారు నపుంసక తైలం

[illegible] 1 సీసా రు 2 [illegible] 12 [illegible] 10 [illegible]

గర్భనిరోధిని

[illegible] 1, [illegible] 3 [illegible] 10 [illegible] 28 [illegible] 12

డాక్టర్ రత్నం అండు సన్సు, మెడికల్ హాల్, [illegible] హైదరాబాదు-

కుటుంబం - కుటుంబస్త్రీ!!

మడిగొండ మల్లికార్జునరావు గారు

ఆనందం, ఆనందం, ఆనందం! ప్రపంచమంతా యీ ఆనందంవైపు పరుగెత్తుతోంది! మనుషులే కాదు! పశువులు, పక్షులుకూడా కోరేది అదే! ఆనందం కావాలి అనే కోరిక ప్రతిప్రాణిలోనూ పుట్టుకతోటే సహజంగా కలుగుతుంది. కాని, ఒక్కొక్క వస్తువులో తాము వాంఛించిన ఆనందాన్ని పొందుతుంది. అది వారి వారి సంస్కారాన్ని అభిరుచులనుబట్టి మారుతుంటుంది.

మనకు ఆనందాన్నిచ్చే రంగురంగుల అందమైన పూలూ, వెన్నెలవెన్నెలా, నిత్యనూతనమైన ప్రశాంతతమున్నా, పశువులకు కూడా ఆనందాన్ని యిస్తాయా? యిస్తాయేమో చెప్పలేను! కాని వసంతకాలంలో ఆ ఆరవిచ్చిన మల్లెపువ్వు సన్నగా వ్యాపించిన గాలిపాట్ల మనవైపు చూచినట్లే ఆ గులాబి పువ్వునీ చూస్తే కొంతమందికి ఆనందం! కొంతమందికి బాధ! కొంతమంది అసలు వాటివైపు చూడనే చూడరు! కాని ఆ బాధా ఆనందమూ రెండూ వేరు వేరు కావేమో! ఆ బాధలోకూడా ఎక్కడో హృదయంలోని ఏమూల మూలలోనో ఏదో ఆనందంగో చూస్తూనేవుంది! సామాన్యంగా ఒక అందమైన అడదాన్ని చూసినపుడు అనేకమందికి ఆనందం కలుగుతుంది. కాని, కొంతమంది ఏదో చెప్పడానికి వీలులేని మనస్సులో తెలుసుకోడానికి అందని, యిదమిత్థమని నిర్ణయించడానికి సాధ్యంకాని ఒక బాధను అనుభవిస్తారు. ఇది కళారాధనలోని (Higher plane) లో కలిగే అనుభవము [illegible] సూక్ష్మత్వసంపత్తియను [illegible] తియ్యగా, మృదువుగావుండే యీ బాధ అట్లాగే వుండాలనిపిస్తుంది. కాని దురదృష్టవశాత్తు ఏ వస్తువులో యిట్లాంటి అనుభవాన్ని చూశాడో, ఆ వస్తువు తే చేతికిరాకకే వెంటనే ఆ మధురానుభవమంతా నాశనమవుతుంది. అసౌందర్యాన్నంతటినీ చీల్చి నలిపి, ముళ్లు మొలిచినట్లు అనుభవించినట్లు [illegible] కలిపేస్తారు! దూరాన్నుంచి గులాబిపూవుని చూచి ఆనందించలేని మూర్ఖుడు దాన్ని చేతిలోకి కోసి తీసుకొంటాడు! వెంటనే ఆకర్షణవశించింది! సౌఖ్యం నాశనమయింది! దౌర్భాగ్యపు ప్రపంచం దాన్ని గ్రహించలేదు. నేను నరకంలాగా కనిపించే యీ ప్రపంచం యిట్లా కావడానికి కారణమేమిటి? ఈ హత్యలను, ఆత్మహత్యలకూ కారణమేమిటి? ఈ ఏడుపులకూ నవ్వులకూ కారణమేమిటి?

నేను ఎంతో కష్టపడి తెప్పించిన ప్యారిస్ ఆర్టు ఫోటోలను మాపూర్వులయిన గదినిండా పెదపెట్టారు నేను రాత్రిసినిమాను చూచివచ్చి చూసేసరికి గదినిండా ముక్కలు ముక్కలుగా చింపి పడివున్నాయి. ఒకమూల పూర్ణాయ ఏడుస్తూ పడివున్నాడు. కారణమేమిటి? ఆ ఫోటోలు వాడిలో అంతబాధని, భరించడానికి వీలులేనంతటి బాధని, [illegible] (Object)ని నాశనం చేసిందాకా తృప్తిచెందని అబాధను వాడిలో కలిగించింది ఏమిటి! గప్పాలు కొట్టుకొంటూ దాబుగా, సర్వజ్ఞుల్లా గాతిగే పెద్దమనుష్యుల కేం తెలుస్తుంది! మాకేం తెలుస్తుంది వాడిబాధ? ఎప్పుడో ఒకానొకప్పుడు, తానురుచిజూచిన ఏ సుందరఅనుభవమో, ఏ మధురఘట్టమో, ఏ అల్లరి కాంక్షో దృశ్యమో, స్మృతిపథానికివచ్చి, నరాలను ఉయ్యాలలూగించి, రక్తాన్ని ఉడికించి, మనస్సును పిచ్చెక్కించి వుంటుంది! ఆ బాధలో, మాటల్లో వర్ణించడానికి వీలులేని ఆబాధలో, శరీరాన్నీ హృదయాన్నీ పరవశంచేసే ఆ బాధలో వాడు అజ్ఞాతంగా (Unconscious)గా ఆ ఫోటోలను చింపి పారవేసివుంటాడు! ఆ బాధను ఒక్కసారికూడా జీవితంలో రుచిచూడని రాయికి, ఆ విషయం ఎట్లా బోధపడుతుంది??

అయితే, ప్రపంచాన్నంతటినీ ఈ మధురమైన బాధతోనింపిన ఆశక్తి ఏదేమిటి? ఎవ్వరైనా ఆలోచించారా? ఆలోచించాలి! అవసరంమాత్రమేమున్నది మీకు? తన ఆఫీసు, చల్లరని కాణమూ, పల్లెలనుంచిమూ, ఆ భార్యా, ఆ పిల్లలూ వీటయిట్లా ఇన్ని ఆనందాలూ, యిన్ని వినోదాలున్న (Recreations) ఇన్ని సౌఖ్యాలూ వుండగా మీకు యీ విషయం ఆలోచించేటందుకు ఎక్కడుంది! ఎవరైనా ఆలోచించి తెలుసుకొన్నా, వారు పిచ్చివాడా, స్వార్థపరుడూ అవుతాడు! అసలు కాకపోతే "పల్లెలలో తీరుబడిగా కళలోని నక్కలాటి అప్రయోజకుడైనా అవుతాడు! యుగయుగాలనించీ మానవహృదయాన్ని పాలించి, శరీరం నగుకొప్పేదే అఖండత్యాగాలను చేయించి, ఈ ప్రపంచంలోనే స్వర్గాన్ని చూపించి, సకలసృష్టిలోని ప్రతిప్రాణిని ఉన్మాదులుగా చేస్తున్న ఆ మహాశక్తి పేరు "ఆకర్షణ!" ఈ ఆకర్షణే లేకపోతే ప్రపంచమే లేదు! ఆనందమే లేదు!

భూమ్యాకర్షణ లేకపోతే ఆకర్షణ లేకపోతే, పద్మానికి సూర్యుడికీ ఆకర్షణ లేకపోతే, ఈరైతూ ఆకాశానికి మేఘమూ అకర్షణ లేకపోతే, స్త్రీకిన్నీ పురుషునికీ ఆకర్షణ లేకపోతే ఈ ప్రపంచంలో ఏమున్నది యిక? ఈ ప్రపంచమంతా ఒట్టి నాశనమైపోయేదేమో అంటారా శేషగిరి?

ఆకర్షణ, ఆనందమూ రెండూ ఒకటే! ఆకర్షణ లేనిది ఆనందం కలుగదు. ఆకర్షణనశించిన [illegible]నే

అనాగరికులకూ దాపరిస్తుంది అప్పుడు మరొక ఆకర్షణకోసరం వెదకసాగుతాడు! అది దోషమనుకుంటుంది ప్రపంచం!!

"వివాహ" అంటే ఒకభార్యకు ఒకభర్తనీ, జీవితమంతా ఒకరినొకరు ప్రేమించుకుంటూ వుండకపోయినా జీవితమంతా ఒకరినొకరు అంటిపెట్టుకొని వుండాలనీ, మనకందరికీ తెలుసు! ప్రపంచంలో అన్ని వివాహసంస్థలలోని అభిప్రాయమూ యిందుకు సమానమే యింతే! ఆ భావమే లేకపోతే వివాహబంధము ఎందుకు తేలేదు వివాహాలు, స్త్రీ పురుషుల సంబంధం యిలాగే వుండదు!! కాబట్టి, వైవాహిక ప్రాయమే ప్రతివివాహసంస్థలోనూ ప్రత్యక్షంగానో పరోక్షంగానో యిమిడివుంది! ఎప్పుడైతే యీ భావం మనస్సులో బాగాదృఢపడుతుందో అప్పుడు ఆవ్యక్తిలో మార్పులు కన్పిస్తాయి! ఆస్త్రీ తనస్వంతమనీ, ఎప్పటికైనా తనదేననీ, ఎప్పుడు కావాలంటే అప్పుడు అనుభవించవచ్చుననీ, ఆవిడ (Feelings)కు తానేమీ బాధ్యుడై వుండనక్కరలేదనీ, గట్టిగా నమ్ముతాడు! దాంతో బహుశా యిష్టం వచ్చినట్లు అనుభవిస్తాడు! బాగా నలిపేస్తాడు! ఆకర్షణ చస్తుంది! ఇకఅమ్మేస్తాడు! కాలితో తన్నేస్తాడు! మూర్ఖురాలైన స్త్రీకూడా దీనంతా ("Duty") అని అనుభవిస్తుంది! కావాలని నప్పుడల్లా భర్తకు శరీరం అప్పగిస్తుంది! తనశరీరాన్ని, సౌందర్యాన్ని, మగవాడిచేతిలో అప్పగించి, దేవేరుడినుంచోచూస్తూ బాధకలిగినప్పుడు మూల్గుతూ, జీవితాన్ని, యీడుస్తుంటుంది!!

స్వభార్యలో ఆకర్షణ నశించిన తర్వాత పురుషుడు మరొక చోట ఆకర్షణ కోసం వెదుకుతాడు! స్త్రీ అయితే (Vice Versa) కాని ఈదౌర్భాగ్యానికి ఎవరు బాధ్యులు వారు? వెదకి వెదకి చిట్టచివరకు పాన్చలా డబ్బులకు శరీరాన్ని అమ్ముకునే ఏస్త్రీనో, ఆశ్రయిస్తాడు! దీనికివీరిమీద ప్రేమాలేదు, ఆకర్షణాలేదు! దానికి కావలసింది డబ్బు! ఆడబ్బు కోసరమే సౌందర్యాన్ని అమ్ముకొంటుంది! ఎవరు డబ్బుయిస్తే వారు దేవుడు కుష్ఠురోగైనా సరే, గుడ్డివాడు కాని సీమయు కాని త్రాగుబోతు కాని దానికిభర్త్య లేదు. డబ్బు యిస్తేసరి వాడుడబ్బు యిచ్చాడు కాబట్టి వాడికేదీ కొన్నిగంటలసేపు తనశరీరాన్ని అప్పగించడం తనకర్తవ్యమనిపిస్తుంది! అట్లాగే తనశరీరాన్ని వాడికి అప్పగించి వెన్నెలయోగించుకుంటూ వుంటుంది అపవిటిని ఒక (Duty) గా భావిస్తుంది స్వభార్యలో ఆకర్షణ నశించి యిక్కడికివచ్చిన వాడికి యిక్కడకూడా ఆకర్షణ కనిపించదు. అంతా యాంత్రికత్వమే అనుకొంటాడు. ప్రతిమనుష్యునికీ తాను యింకొకరికి ఆనందాన్ని యిస్తున్నానని తెలుసుకున్నప్పుడు ఎంతఆనందం కలుగుతుంది. తానుఅనుభవించే సుఖంకంటే కూడా తనవల్లన యితరులు అనుభవించే సుఖంలోనే ఎక్కువ సుఖాన్ని పొందగలుగుతాడు మనుష్యుడు! ఒక స్త్రీకి నిర్వచనీయమైన ఆనందాన్ని ప్రసాదించి ఆడది పరవశమై శరీరాన్ని మరిచి, ఏ స్వర్గ సీమలలోనో విహరించేటట్లు చేసిన పురుషుడు ఎంత కృతార్థుడు ఎంత ఆనందిస్తాడు! కాని యిక్కడ ఏమున్నది? మిగిలిన శేషం

ఇక వాడికి యీ ప్రపంచంలో ఏమున్నది ఆకర్షణలేదు. సౌందర్యం లేదు! అంతా పెద్దస్మశానంగా కనిపిస్తుంది! ప్రపంచమంతా నరకంగా ఎడారిలాగా కనిపిస్తుంది! ఇక ఈ ప్రపంచంలో బ్రతికేం లాభం? ఎందుకు? అనుకోవడమే ఆత్మహత్య చేసుకొంటాడు ఏరైలుపట్టాలకో ఏ పొదుగులో బావిలో పొటాషియం సైనైడ్ తో తనప్రాణాలు అర్పిస్తాడు సాంఘిక ఇట్లాంటిదౌర్భాగ్యులు జీవితాలలో ఆకర్షణను ప్రసాదించి వారిప్రాణాలు రక్షించేవు వాళ్ళెవరైనా ఉండకూడదా?

అందుకేకనే యిష్టంవున్నా లేకపోయినా ధర్మంకోసరం శరీరమప్పించే కులస్త్రీలు డబ్బుకోసరంశరీరమప్పించే కులటలూ నిజంగా మాట్లాడితే ఒకేకోవకు చెందినవాళ్ళని యిద్దరి (Moral-Values)(నైతికవిలువలు) ఒకటేనని ఆనుకోవచ్చునేమో!

తేది ౨౫-౫-౪౩ మే సోమ మంగళవారములు రాజా ప్రతాప్‌గిరి కోటలో శ్రీ మంజుల నరసింగరావుగారి అధ్యక్షతలో జరుగబడును.

ఉత్తరప్రాంతీయ మరియు హైదరాబాద్ యొక్క ప్రఖ్యాతిజెందిన విద్వాంసుల ఉపన్యాసములు జరుగబోవును.

కావలెను

హైదరాబాదు, లాల్‌దర్వాజా యందలి వెంకట్రావు మెమోరియల్ స్కూలుకు మెట్రిక్యులేషన్ ప్యాసయిన ఒక ప్రధానోపాధ్యాయుడు, [illegible] అంతే అర్హత గల్గిన ఒక ఉపాధ్యాయుడును కావలెయున్నది. అందుకు మాత్రమే, స్వయముగా వచ్చి యీ క్రింది వారితో మాట్లాడవలయును.

డా॥ సత్యనారాయణ
సంతోష్‌లాల్ బేగ్, హైదరాబాదు- దక్కన్.

ముస్లిములను బెదిరించితే లీగు ఒప్పలేదు

జమ్మూ, కాశ్మీర్, మే ౯

ఇచ్చట ముస్లింవిద్యార్థి సమావేశమునకు సుమారు ఏడువేలమంది ప్రేక్షకులు వచ్చియుండిరి. జిన్నాసాహెబుగారు మాట్లాడుచు, కాశ్మీరుముస్లిములు తమ ఆకాంక్షలను పొందదలచుకొన్నట్లయితే ఒక సంస్థ యొక్క అధీనములోనుండి స్వతంత్రముగా పనిచేయవలెనని యుండును. ముస్లింలీగ్ పద్ధతి ప్రకారము చేయుచున్నచో మేము ఏ మాత్రము జోక్యము కలిగించుకోము. కాని, సంస్థానమున్న ముస్లిములు బాధపెట్టబడినను, భయపెట్టబడినను, వారిని ఆదుకొనుట మాకు తప్పనివిధి, ముస్లిములు ఎక్కడనున్నను సరే పోడవలే వారు హైదరాబాదులో [illegible] వుంటే, పాకిస్తానులో యుండవచ్చునని పలికిరి.

కాశ్మీరు సంస్థాన విషయమై మాట్లాడుచు యీ రాష్ట్రమునందు ముస్లిమేతరులు స్వపరిపాలన కావలెనని ఆందోళన చేయుచున్నారు. ప్రస్తుతము ప్రజల ప్రభుత్వమును నెలకొల్పవలెనని నన్నే, దీనిలో మాకేమియు సంబంధము లేదు. ఇంతలో ముస్లిములకేమి అవసరమైనచో మేము వారికి సహాయము చేయగలము— బ్రిటిష్ ఇండియాలోనే మాకు పాకిస్తానము స్థాపించవలయును, ఈ రాష్ట్రములయందు మాకు పట్టుపు, ముస్లిములు ఎక్కడ ప్రభుత్వము చేయుచుంటిరో అక్కడ [illegible] స్వాతంత్ర్యము గా యుండగలరు అనిరి.

ప్రకటన

౧౩౫౩ ఫ. అర్ధిబెహిస్త్ ౯వ తేదీ నంబరు ౫౧ గల ఆహారశాఖ ప్రకటనను అనుసరించి ఎవరిదగ్గరనైనను పదిమణుగులు కాని అంతకంటె ఎక్కువ కాని ఆహారదినుసులు ఉన్నచో, గ్రామములలో పటేలు పట్వారీలకును; జిల్లాలలోను, తాలూకాలలోను తహసీల్దారులకును. హైదరాబాదు నగరములో కొత్వాలు సాహెబ్‌గారు లేక వారిచే నియమింపబడిన ఉద్యోగికి గాని తెలియజేయవలెను కాని ఇప్పుడు హైదరాబాదు నగరమునకు సంబంధించి నంతవరకు ప్రజలకు తెలియజేయునదేమనగా ఆహారదినుసులు ౧౦ మణుగులు లేక అంతకంటె ఎక్కువగా తమదగ్గర నిలువ ఉన్నవారు కొత్వాల్ సాహెబుగారు లేక వారిచే నియమితులైన ఉద్యోగికి బదులు తమకు దగ్గరనున్న రాతబ్‌బందీ ఆఫీసులో తెలియజేయవలెను. ఇదికాక ఒకసారి ఏదో ఒక ఆహారదినుసు ౫ మణుగులకంటె ఎక్కువ వచ్చినచో ౭౨ గంటలలో పున వ్రాతమూలకముగా తెలియజేయుట విధాయకము.

ఆహారదినుసులనగా బియ్యము, ధాన్యము, జొన్నలు, బాజ్రా, గోధుమలు, మొక్కజొన్న, సెనగలు, పప్పులు, చిన్న అపరాలు.

ఆర్థిక చిత్తుశాసనం రద్దు

కేంద్ర శాసనసభలో చర్చలు

కొత్తఢిల్లీ మార్చి ౨౭

ఆర్థిక చిత్తుశాసనముపై చర్చప్రారంభించుచు సర్ విచర్డుసన్ గారు, బ్రిటీషు వ్యాపారసంస్థల కనుకూలముగా ప్రభుత్వము ప్రవర్తించుచున్నదని కొాపిన నిందలు నిరాధారమైనవనియు, రాజకీయ విరోధాలే యీనిందలు మోపుటకు అవకాశమిచ్చినవనియు తెలిపిరి.

తరువాత డా॥దేశాయిగారు ఆహార సమస్యను, అందును ముఖ్యము బెంగాల్ పరిస్థితులను బాగుగా వివరణ చేసి, బెంగాల్ నందలి యీక్షామమునకు భగవంతుని మేమియుబాధ్యత లేదనియు బ్రిటీషు ప్రభుత్వము వారియొక్కయు యిచ్చటి వారి యుద్యోగుల యొక్కయు కేవలం నిర్లక్ష్యమైన అశ్రద్ధ వల్లనేయేర్పడినదనియు, వీటితోడు బెంగాల్ ప్రభుత్వము వారియసమర్థత గూడా సహాయపడిన దనియు. యిప్పటికిని క్షామపరిస్థితులు బాగు పడినవని చెప్పుటకు వీలు లేదనియు తెలిపిరి.

ముస్లిములీగు పార్టీనాయకు డగునవాబు జాదా లియాఖత్ అలీ ఖాన్ గారు శాసనమును ప్రతిఘటించుటకు లేవగానే హర్షధ్వనులు చెలరేగెను వారి ట్లుపలికిరి. రాజప్రతినిధి సంఘానికి సభ్యులను బంధు చేయుటకు సభవారుతీర్మానించిన తరువాతమరల వ్యాసిగ్యంది మాట్లాడుట అనవసరము- ఈతీర్మానములో దేశీయులఅభిప్రాయం ప్రతిఫలించినది (వినుడు, వినుడు) అప్పటినుండి డా॥ఖేర్ గారు ఒకరాజకీ మోపన్యాసము చేసియుండిరి- అందలి వారి అభిప్రాయాలు మహెూత్కృష్టము గాగూడా యున్నవనిఒక యూరపీయ సభ్యుడు మెచ్చుకొన్నాడు- వ్యాఖ్యానము భాషలు మనము గమనించక పోయి నట్లయితేవారి పట్ల అపచారము చేసినట్లవుతుంది- కానివ్యాని నేటి సభ యిరమ్మని కబురు పంపించినా గాసివారెంతకో దయచేయ లేదు- వారుయింటిలో లేరని తెలిసింది-

ఇంతలో సభానాయకుడు అడ్డువచ్చి, వారిని తీసుకొని వచ్చుటకు ప్రయత్నం చేశాము కాని వారెక్కడవున్నది తెలియలేదని చెప్పెను- (కొన్నిసెమినార్ల క్రిందట యిక్కడనే యుండెనుడే! అని కేకలు లియాఖత్ అలీఖాన్ గారు తమఉపన్యాస మును ప్రారంభించిరి- ఖేర్ గారికి భారతరాజ్యాంగ నాటకములోబహు పాత్రానిర్వాహకశక్తి బాగా అబ్బింది- వారిఉపన్యాసానికి అధికార సభ్యులు చాలా మెచ్చుకొన్నారు. కానివారు జాగ్రత్తగా ముందు ఖేర్ గారుపాత్రను నిర్వహించ నేనావు దొమరి! (నవ్వులు) డా॥ఖేర్ గారు యీనాటియుద్ధమునకు దేశాన్ని కిచాలా అదృష్టకారణ మైనదని సెలవిచ్చారు- కానివారు యుద్ధమువలని లాభనష్టాలనిప్పు త్యాంగాగుణించ వలసి యుండిన్నెందుకంటే, ఈయుద్ధము, తత్ఫలితముగా ఏర్పడిన పరిస్థితుల కారణముగా దేశములో ప్రభుత్వఅసమర్థత, ఈమారు కేవలమైన అనేకుల ప్రాణములు పోవుటకు, వైద్యసహాయము లేక పోవుటకు ఆర్థికదుస్థితి ఏర్పడుటకు, భారతస్వరాజ్యాంగ పద్ధతులకు తాత్కాలిక క్రిందటి వలెనే యుండుటకు భారతదేశరక్షణ నియమాలుల క్రింద ప్రజా స్వాతంత్ర్యము నశించుటకు కారణమైనవి అన్ని- వైస్రాయికౌన్సిల్ నందలిభారతీయసభ్యులు దేశాభిమానములేని వారన్నారని ఒకరభ్యంతరముతెలా నవాబు జాదా గారు వారిదేశభక్తిని మేమెన్నడును సందేహింపము- కానిదేశభక్తికి దేశప్రజలకు ఏమీ సంబంధము లేదు- అమెరికాగారు ప్రశంసించిన దేశభక్తిపీరిది. గతంగా ఆగస్టుతరువాత వైస్రాయి కార్యనిర్వాహకసంఘ విస్తరణఅయిన తరువాత అమెరీగాను ప్రశంసించారుగా— "దేశములోని పార్టీలను, నాయకులు, పార్టీలనియమాలనుగూడా లెక్కించకుండా కొంతమంది దేశభక్తులైన భారతీయులు భారతదేశ సేవకుపూను కొన్నారు" అని, కాని ప్రాశ్చాత్య దేశాలలోతమ పార్టీని, పార్టీనాయకులను ఆదిగమనించి పాత్యేవారిని దేశభక్తులనరు. దేశద్రోహులు అందరు (Quis lings-) అంటే మీర్జాఫర్ రకం)

ఈసభా నాయకులును, వైస్రాయి గారున్ను తమ ఉపన్యాసములో, యుద్ధాన్ని విజయవంతంగా సాగించటానికి భారతీయుల సహకారాన్ని కాంక్షించుతూ బ్రిటీషు ప్రభుత్వము చేయవలసిప్రయత్నాలన్నీ చేసింది. భారతీయులెవ్వరూ మందంగా చేయక పోతుంటారి తప్పేగాని మాదమికాదు అన్న ధోరణిలో మాట్లాడినారు ముస్లింలీగు తమ హద్దువరకు, మొదటనుండీ భారతదేశ రక్షణకైతమ సహకారమును యివ్వసిద్ధమై యున్నది. కానిప్రభుత్వమువారు కోరేసహకారము అభిమాన ధనులెవ్వరూఒప్పు కొనజాలనటు వంటిది.అసలు వాస్తవములో బ్రిటీషుప్రభుత్వము భారతీయుల సహకారమును కోరనే లేదు.అంత రంగిక సభ్యుడు చెప్పినట్లుగా కాంగ్రెసు పంథాల సంఘసమునే అను కొందాము. మీరువారిని నిర్ధకులని తలిచేసారు. కానిదేశములో యున్నయితర పార్టీల గతేమిటి, ఈదేశప్రతి నిధులప్రభుత్వములలో యుండగూడదనిమానిక్కి తాభిప్రాయము. ఒకవేళ ఉన్నా "జీహుజూర్" అనేరకం ఉండాలె అందుకనే యితరవర్గాలవారి సహకారాన్ని నిరాకరించాము.

బ్రిటన్ మాటకు విలువలేదు

బ్రిటీషు ప్రభుత్వము వారి వాగ్దానాల పట్లప్రవర్తనా పీమాత్రము అపనమ్మకము చూపినా, మొక్కకోసుకుంటా మంటారు ప్రభుత్వమువారు, వారి అనుయాయులు. కానిబర్మా గవర్నరుగా పనిచేసి తెల్ళినసరీ రైనాల్డుడార్మన్ స్మిత్ గారు గత సంవత్సరం అక్టోబరులోఒక ఉపన్యాసములో "మనచాటలను. ఉద్దేశ్యాలకు ఆదేశములో బర్మావిలువ లేదు. దీనికొక్కటే కారణం. అక్కడవారి కిచ్చిన రాజకీయసూత్రా లనుటిగా మొక్కబెట్టినాము. ఇపుడువారికి ఏదైనాసూత్రము చెయవంటే తెగటుపుట్టే వాదిఅవుతున్నది ఇదిమద్దతుని బ్రిటిషువారు ఏమిజేయకుండా పరిస్థితులను నానాటి యుంచ టందికిదియొక ఆయుధముగా ఉపయోగిస్తున్నారని భావిస్తున్నారు- ఇవిఎక వ్యతిరేకంలో గాకపున దోస్తులుగానూ అర్థము కాకతలబిప్పుతుట్టెవున్నవి అనిరి-ఇది బ్రిటిషు సామ్రాజ్యములో గొప్ప పదవులను నిర్వహించిన బ్రిటిషురాజకీయవేత్తల అభిప్రాయమిది.

ధనం స్వేచ్ఛతో వస్తున్నదా?

ప్రభుత్వం వారనేకాక మారులు ప్రజలకు ముందట తామేధనము నిచ్చుచున్నారని ప్రకటించినారు ప్రజలలో ఏమాత్రము సంబంధములేకవారి పరిస్థితులను తెలుసుకోజాలని ప్రభుత్వము మాత్రమే యిట్లనుకొనగలదు, యుద్ధముప్రారంభమైనతరువాతవ్యయము అత్యధికమైనది పన్ను వేయబడని వస్తువులేదు వైస్రాయిగారి మొన్న మొన్నటి ఉపన్యాసములో ముస్లిం లీగును గురించి ఉద్ఘాటించిన విషయమున నవాబు జాదాగారు నిరోమున్లిం లీగుగతమూడు సంవత్సరములనుండి పైనాపన్ను బిల్లుకువ్యతి రేకిస్తునేయున్నది దీనిఅర్థము వారుభారతరక్షణకువ్యతి రేకముగా యున్నారనికాదు ప్రస్తుతప్రభుత్వము పైమాకు నమ్మకం లేదని మాదేశము యొక్కఆదాయము అను, బాధ్యతారహితమైనదేగాక, నియంత్రణ మైనప్రభుత్వమునకొప్పగించుట మాకిష్టము లేదు.

ఈయుద్ధమును విజయవంతమౌతుంది. కాని అదిబలవంతునిపై హక్కుగలవారి విజయము కాదు కొద్దిబలవంతుని పైపెద్దబల వంతునిదెబ్బ మిత్రులా జ్యాలవారికి నిజముగా మానవప్రపంచాన్ని భవిష్యత్తుమాకు సదిశ్యరించుటకే ఆశయమైతే భారతీయులు సహకారమును చూరగొనే మార్పుచేయండి విజయానంతరము భారతీయుల అభ్యుదయుదిధర్మంయుద్రమని అని చెప్పగలరు.

తరువాత శ్రీభూలాభాయి దేశాయి గారుమాట్లాడుచు, కేంద్రమందు జాతీయ ప్రభుత్వమేర్పరచి, దేశమును రక్షించు బాధ్యతను, యితరప్రజాపరిపాలన దేశములు యందేలఅధికారము విశ్వబడిన పోఆట్టి అధికారములను యిచ్చినట్లు యీనాటిమొదనపు ఆయవ్యయ అయినాను అంగీకరిస్తామని మూడు సంవత్సరముల క్రిందటనే ప్రకటించి యుంటిమి. ఇప్పటికిని మాఅభిప్రాయ మంతే ఈఆర్థిక చిత్తు శాసనాన్ని ప్రతిప్రజాప్రతి నిధిగూడా భరించేవాడే కనియో గించెఅధికారము కలిగియుండాలె ననేసూత్రము ననుసరించి వ్యతిరేకించవలెను, ప్రజాప్రతినిధుల రాజకీయములో జోక్యముకలుగ నివ్వనియోగాల ధనము సమకూర్చియిచ్చుటకు వారికేమిఅవసరము లేదు, ధనము స్వేచ్ఛగా దొరకవలెనే గాని, ప్రజల నుండిబెదిరించి పిండితీయు కొనిరాగూడదు కానితమనే ఈరోజుల్లోసహకారమంటున్నారు.

ఆహార సమస్యను గురించి దేశాయిగారుయుద్ధముప్రారంభమైనతరువాత అయిదవ సంవత్సరములోయీ దేశానికరువు పుట్టినా దేశములో అనేకలక్షల మందికనాటికి తిండి లేకల్లాడుచున్నారు యిప్పటికి కొన్ని వేలమంది మరిన్ని పాతబడిన తరువాత యీదేశములో ఆహారసమస్య ఒకటి ఉన్నదని తెలుసుకో గలిగినారు ఇతర దేశాలన్నీ తమతమ ప్రజలఅవసరములనిని వసతిపూర్తి జేసుకొనియున్నారు మేముగూడా యితర దేశముల యందలి పద్ధతులనే అనుసరిస్తున్నాము మనిఅటించితే ప్రయోజన మేమి?అనిరి దేశమునందలి పవరను (Steriltng) నిలవను గురించి చెప్పుచు, యిది తారుమారు కావటమువల్ల యిప్పటికి కాగితంపు బ్బులతోటిగా చలామణీ అయినది- యికముందు బ్రిటిషువారు అమ్మకాలను కొన్నవస్తువు లన్నిటినీ వారియిష్టము వచ్చిధరకు యీనాసవరముల జాక్రింద నెట్టిపరుస్త గన్నారు అనిదేశాయి గారువివరించిరి

గతఅయిదు సంవత్సరము లలోదాదాపు రెండువందల తీర్మానములు. సవరణలు దేశీయులు తీర్మానించి యున్నారు కానివాటిలో ఒక్కదానిని గూడా ప్రభుత్వ కార్యకర్తలు గమనించి నట్లు కానరాదు మేము స్వతంత్రులముగా మాత్రమే ప్రభుత్వములో ఏకీభవించుటకే గాక యుద్ధను గూడ జేయ సంసిద్ధులమని శ్రీభూలాభాయి గారు తమ ఉపన్యాసము ముగించిరి

తరుపరి ఆర్థికసభ్యుడు రైస్మన్ గారుకాంగ్రెసుమ్మునిరిలీగుల యీసఖ్యత నిప్పటికే యుండినట్లయితే చాలా సంతోషిస్తానని చెప్పి, ప్రభుత్వ కృతి వారిచర్యల సమర్థించుచు ఉపన్యసించిరి. పిమ్మట ఓటింగు తీసుకొనబడెను శాసనానికి ప్రతికూలముగా ౫౮, అనుకూలముగా ౫౫ వచ్చి వీగిపోయినది

— —

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయలు
ఆరు నెలలకు „ 3-౧౦-౦ „
బ్రిటిష్ ఇండియాలో సంవత్సరానికి కల్దారు
విడి ప్రతి ౦-౧-౨
పాత ప్రతి వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominionns
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 18 — No 89 | Published on every Monday and Thursday· Hyderabad·Dn· | 3 – 4 — 1944

పైరునష్టం (తలఫ్ మాల్)

విశాలాంధ్ర ఆంధ్రమహాసభ
కార్యకర్తలు గమనించవలసిన విషయము

ఇటీవల రాళ్ళవర్షమువల్ల మెదక్ తెలంగాణాలోని వివిధ జిల్లాలలోను, తాలూకాలలో పైరులు చాలా నష్టపడినవని వార్తలు పత్రికల ద్వారా వచ్చుచున్నవి. ప్రవాసాల వానకాలము పంటలు వ్యవసాయదారుల వర్షములు లేక తగ్గుదల పండి నష్టపడి, సర్కారువారికి ఇవ్వవలసిన శిస్తుకూడా ఇచ్చుకోలేని స్థితిలో పడియుండిన ప్రాంతములలో ఈ వడగండ్ల వర్షమువల్ల తాలూకా పైరులు నష్టమైన సంగతి దుర్భరము కలిగించుచున్నది. రైతులు మరియు వీరితో అభిమానమున్న కార్యకర్తలు, ఇప్పటి పరిస్థితులలో చేయవలసిన విధులను వ్యాపింపజేయ వలెను. ఇట్టి కలిగిన నష్టాలలో మొదట మరింత హెచ్చుఅగును, కావున కష్టపడిన రైతులు వీరితో సానుభూతి గలవారు ఈ క్రింది విషయములను గమనించుటకై ప్రకటించుచున్నాము.

౧ అనివార్యమైన కారణమువల్ల పైరులు నష్టపడి రూపాయిలో ౦౯ — కన్న హెచ్చుపంట నష్టపడినచో, సర్కారీ శిస్తు (లగాన్) సంపూర్ణముగా మాఫు చేయబడును.

౨ నష్టపడినవారు తమ పుస్తకముల దరఖాస్తులు (౧౫) వ ఖుర్దాదువరకు తహసీలుతో ఇవ్వవలయును.

౩ దరఖాస్తులకు టిక్కట్లు అక్కరలేదు.

౪ పైరుల స్థితి, మరియు ఏతపంట ఎక్కువలనో తెలిపి అంచనా, ఏ భూమి నెంబరు, ఎకరములు, ఫసలు దరఖాస్తులు ఇవ్వబడినచో, వాని వివరములు దరఖాస్తులో చూపవలయును.

౫ పైవిధముగా దరఖాస్తులు చేసి ఆయన పిదప (౧౫) రోజులలోపుగ, తహసీల్దారు పరిశీలించును.

౬ కొవులు కింద సేద్యము చేయబడు పైరులు, రాళ్ళవర్షముచే నష్టపడినచో, వానిని విచారణ చేయు తాలూకాదారు (నాజిమ్ జమాబందీ) స్వయముగా చేయవలయును. వీరి యభిప్రాయముపైన మాఫీయాజ్ఞల జిల్లా తాలూకాదారు నుండి ఇవ్వబడును.

౭ ఖుష్కీభూములు, (మెట్ట) లోని పైరులు రాళ్ళవర్షముచే నష్టపడినచో, సువ్వాతాలూకాదారు స్వయముగా పరిశీలించిన జిల్లా తాలూకాదారు నుండి మాఫీలు ఇవ్వబడును.

౮ బాగాయతు సేద్యములు (మిరపపా గాస, ఇతర తోటలు) నష్టపడిన పరిస్థితులలో, పైరులున్న స్థితిలో ఉండగా దరఖాస్తులు ఇవ్వవలయును.

నోటు:— దరఖాస్తులు ఇచ్చిన రెండు వారములలోపున, పరిశీలించి పంచనామా చేయవలయును. పంచనామాలు అగువరకు గడ్డి కోతలు వగైరాలు చేసినపంటలు పంపకము, దరఖాస్తులు యదార్థమైనవి, కావని, తోచి పోవును. కాబట్టి పంచనామాలు తొందరగా చేయించుకొని, తమ తమ గడ్డికోతలు కాపాడవలెను.

ఆంధ్రమహాసభ ప్రాంతీయసంఘము } మం. వైరామచంద్రరావు
జిల్లాగూడెము } డాక్టరు. చెన్నారెడ్డి.
౨౫-౩-౪౩

దెబ్బతిన్నపులి — చర్చిల్!

లెస్టుమిన్ స్టర్. మార్చి ౨౮
ఇంగ్లండులో పంతుళ్ళకు సమానమైన జీతము ఇవ్వవలయు ననేవిషయము విద్యాశాసనము చర్చలలో వచ్చింది. ఓటింగులో ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వానికి అపజయం కలిగింది. కాని పైన ప్రధానమంత్రి చర్చిల్ గారు యీ ఓటును సహించలేకపోయి సోమవారమున యీసభవారు తమ అభిప్రాయమును మార్చుకొంటేనేసరి. మాపైన వారికి విశ్వాసంలేదని భావిస్తాము తాము పదవిని వదలవలసి వచ్చునని అన్నారు. దేశమున్న యిప్పటి పరిస్థితులలో కామన్సు సభ వారికి ప్రభుత్వము పట్టుదలమాత్రము అనుమాన మెందరాదు అని రెండవసారి అసెంబ్లీలో ఆ తీర్మానము అంగీకరించుటకు ప్రభుత్వముతో ఏకీభవించే టంక్ఫా సభ్యులంతా తీర్మానించారు, మార్చి ౩౦ తేదిన కామన్సుసభలో తీర్మానమునకు సవరణ తెచ్చినట్లైతే తీర్మానమును కనుకూలముగా వోటు యిచ్చిరి. చర్చిల్ ప్రభుత్వానికి ఖండితంగా చేకూరింది.

ఖమ్మం వార్తలు

(స్వ. వి.)
మొగల్రాయి టప్పా

ఖమ్మంమెట్టు టప్పాలలో ఉత్తరములు యిండ్లకువచ్చి యిచ్చుటలో చాలా యిబ్బందులు కలుగుచున్నవి. జనాబు పురము యొక్క విస్తీర్ణతకును వ్యాపారస్థలముగుటచే తగినంత పంపకమునకు అనుకూలముగా లేదు. చాలా కొద్దిమంది గలరు. అందులో ఎవ్వరికి ఇంగ్లీషు అడ్రసు చదువరాదని వారే చెప్పుచున్నారు. తెలుగు అడ్రసులుకూడా రాసిన్నా కొరున్నా కలరు. ఇట్టివారు ఉత్తరములు సొట్టు చేస్తారు, ఉత్తరములు కొంతమందికి బొత్తుగా చేయుటలేదు. కొంతమందిని మధ్యవర్తుల ద్వారా పని లేక పనిపోయి దినములకు చేయుదురు. ఈ పరిస్థితులలో కొత్తవారికు జవాబు అను తీసుకొనివచ్చి ఇంపటం వారికి మనుష్యులు కూడా గుర్తులేరు. గుట్టబజారు, జహీర్ పురము లాంటి కొంది దూరమునకున్న వేటలకు రామరి నిర్లక్ష్యముగా చెప్పటం, దబాయించటం మొదలగునవి జరుగుచున్నవి. మొత్తముమీద ఈ అసౌకర్యాలను బాపుటకై వెంటనే ఒకరు లేక యిద్దరు టప్పాజవానులను ఇంగ్లీషు, తెలుగు అడ్రసులైనా చదువగల సమర్థులను ఖమ్మంటప్పాకాలకు ఏర్పాటుచేయుని ఖమ్మంపైన పోస్టుమాస్టర్ జనరల్ కుకూడ ఒక సామూహిక విజ్ఞప్తి పంపుకొనియున్నారు.

ఇక్కడి కిరాయిదారుల అధికలాభాల నాశించి పెంచివేస్తున్నారు సంవత్సరాల తరబడియున్న వాళ్ళను కూడా ఖాలీ చేయమని లేదా రెండు మూడురెట్లు కిరాయి సమర్పించమని ఒత్తిడి చేస్తున్నారు. మధ్యతరగతి వాళ్లు నలిగిపోవుచున్నారు ఖమ్మంలోకూడ యిట్టిచర్య జరుగుట అన్యాయమని వకీల్లు, డాక్టర్లు సామాన్యులు అనుకొంటున్నారు.

అసెంబ్లీలో కాంగ్రెసులీగుల ఐక్యత

క్రొత్తఢిల్లీ మార్చి ౩౦
కేంద్ర శాసనసభలో ముస్లింలీగు పార్టీ కార్యదర్శి సర్ జియాయుద్దీన్ ఖాను గారు నిన్న సాయంత్రము శ్రీమతి సరోజినీనాయుడు, శ్రీ భూలాభాయి దేశాయి, నవాబ్ జాదా లియాఖత్ అలీ ఖాన్ గార్లను నిన్న తేనీటివిందుకు పిలిచియుండిరి శాసనసభలో కాంగ్రెసు ముస్లింలీగుల సంఘీభావమును గురించి వీరి పైదేశీయుల అభిప్రాయాలను గురించి ముచ్చట్లు జరిగినవట. కాంగ్రెసు నాయకులు లేరు కారణముచేత యింతకంటె ముఖ్యవిషయాలను వారు ఎత్తలేదు. జిన్నాగారు రాజకీయ వర్గాలవారికి మాత్రం జేశాయి, నవాబ్ జాదాల ఉపన్యాసాలలో కేంద్రమందు జాతీయ ప్రభుత్వ మేర్పరిచి మిగతా స్వపక్షముతో యుద్ధానంతము వరకు కలిసి పని చేయు దేశాభ్యున్నతికి ఏర్పాటు చేయు తాము సిద్ధమనే సూచన ధ్వనించింది. ఈ సూచనను ఆమలులో పెట్టుటకు శాసనసభా ప్రస్తుతము కావచ్చుటలేదు. కాని కేంద్ర శాసనసభయందే కాంగ్రెసు పార్టీ ప్రస్తుతము ఉపసంహరించవద్దని మాత్రము కాంగ్రెసు నాయకులను వారు కోరినారు

దుఃఖిస్తున్న క్రీస్తు

బొంబాయి మార్చి ౨౮
... ఏసు క్రీస్తు యొక్క విగ్రహము కన్నీరు కార్చుచున్నది. బాంద్రా యందలి ఒక అనాధ బాలికయింటిలోని విగ్రహము కన్నీరు కార్చుచున్నట్లు అనేకులు చూచిరి ... కన్నీరు గార్చుచున్నట్లు కనుపించుచున్నది. బట్టతో తుడిచినను ... మరణము సమీపించినప్పుడు ... జరుగుచున్నదట ... ఇప్పుడు మరల ఆ మహాపురుషుడు కన్నీరు కార్చుచున్నాడు ... చూచుటకు వచ్చుచున్నారు

జమిచెట్టు క్రింది మదింపులు

దసరా ఇంకా రాలేదు. హైదరాబాదులో కొందరు పనిలేనివారు జమ్మిచెట్టు క్రింది వ్రాతలు పత్రికలలో వ్రాస్తున్నారు బాబేహుకూమతు అనగా ప్రభుత్వ మంత్రిసభలోని సరాసరి సగం సగం సూత్రం ప్రకారం ఒక హిందువును ఒక ముస్లిమును కొత్త మంత్రులనుగా చేసి తీసుకోనున్నరని వదంతులను వ్యాపింపజేసి ఉర్దూపత్రికలకెక్కించినారు ఆదైతే ఆ అదృష్టవంతులైన కాబోయే మంత్రులు ఎవరుండవచ్చునో కదా అని గణితం చేస్తున్నారు. అయితే అయ్యంగారు ఒకడని యీ మాల్వీ బహదూర్ ఖాన్ ఒకరనియు ఒక రంటున్నారు. కాదయ్యా అటువంటి సంభవం అయ్యంగారు మిత్రావాదులలో అతిమిత్ర గాడి. మరి బహదూర్ ఖాన్ అంటే జరిగా ముందలో అమితవాది. తాకండుదర కండా అట్టివీరిబాటకం ఉంటుంది కానా ముస్లిములలో అబుల్ హసన్ సయ్యదలీగారు శాస్త్రపరిజ్ఞానం గల మనిషి, అతన్ని మంత్రిగా చేయవచ్చునని కొందరు అంచనాలు వేస్తున్నారూ.

నవమ వత్సరోత్సవము

సదాశివపేట ౨౬-౩-౪౪ ఆదివారం
ప్రాతఃకాలము శివచ్చత పౌరశాలలో సంధ్య మరియు బృహత్ యజ్ఞానంతరము ధ్వజారోహణము శ్రీమాన్ గోవింద దేవ వర్మ దయానంద బ్రాహ్మ మహా విద్యాలయములో గావింప బడెను శ్రీ వారు ఓంపతాక మహత్యముపై ప్రభావశాలి భాషణ మొసంగిరి. తరువాత శ్రీ శంకర్ దేవమంత్రి గారు నవసంవత్సరోత్సవము వారు ఆర్యసమాజ స్థాపన దినమునుగూర్చి మాట్లాడిరి
శ్రీ సంగమేశ్వర దేవాలయములో నవసంవత్సరపండుగ సందర్భములో భజనలుచేయు శ్రీమాన్ గోవింద రాము దాసు హరిదాసు గారిచే హరికథాగానింప బడెను.
పాల్గొనవలసిన ... గురుకుల ఉత్సవ సందర్భములో ఆర్యసమాజ భవనమునుండి ఊరేగింపు తీయబడెను. ఈ సందర్భములో ప్రచారార్థము శ్రీ పం ఖుబ్సిలాల్ వ్యాస్ గారు ముఖ్యాధిష్ఠాతే గురుకుల ... వరంగల్లునుండి శ్రీ పం ... దేవ్ గారు ఆర్య ... ఆర్యప్రతినిధిసభా హైదరాబాద్ గారు శ్రీ పం సిద్ధరాం భజనిక్ గారు వేంచేసిరి. ప్రచారము శ్రీ సంగమేశ్వర మందిరములో కావింప బడెను, శ్రీ వారల వ్యాఖ్యానము మరియు భజనలు విచిత్ర ... శివచంద్ర పారశాల విద్యార్థులకు శ్రీమాన్ వ్యాసగారి హస్తము ద్వారా బహుమానము లివ్వబడెను.

ప్రకటన

అజ్ నహుకుమ్ సమస్తాన్ గద్వాలు తే ౨౩ అర్ది బెహిస్తు ౧౩౫౩ ఫ.
సమస్తజనులకు తెలియచేయడమేమనగా ౩౦ అర్ది బెహిస్తు ౧౩౫౩ వార ము రోజున ౧౧ గంటలకు ౧౨౦౦౦ నారయాపు చెట్లు హైరాజుకొరకై కాల్వనెమ్మకదొడ్డి ప్రదేశముల అడవిని సమస్తాన్ గద్వాలు అవ్వలుతాలూకాదారుగారి ఇజ్లాసులో సెబార హర్రాజు గావింపబడును కావున కోరికగలవారు పైనుదహరింపబడిన తేదీ వచ్చి ఆఖీ ప్రకారము పాట పాడవచ్చును. చెట్ల వివరములు తెలుసుకోవలెనన్న ఇంకే యితర విషయములు తెలుసుకోవలెనన్న సమస్తాన్ లోని అటవీశాఖవారితో తెలుసుకోవచ్చును. ఈ అడవి ప్రదేశము గద్వాలునుండి ౧౬ మైళ్లు రాయచూరునుండి ౧౨ మైళ్ళు దూరములో నున్నది.

అవ్వల్ తాలూకాదార్.

వివిధ వార్తలు

ఇప్పుడు అమెరికాలో "ముస్తాంగ్" అనుపేరుతో కొత్తరకపు విమానాలను నిర్మించినారు. అవి ప్రపంచవిమానాలలో కెల్లను మహావేగముగా పోవునవి అవి గంటకు ౪౨౫ మైళ్ళ వేగముతో పోవుచు ౪౦,౦౦౦ అడుగుల యెత్తువరకు పోవును. ౧౧౦౦ మైళ్ళకుపైగా ఆగకుండా పోవును.

జబ్బల్ పూరులో ఒకడు దొంగతనము చేసినాడన్న అనుమానముమీద వానిచేత ఒప్పించవలెనని పోలీసువారు ప్రయత్నముచేయుటలో నిదితుని ప్రాణము కాస్తాపోయింది, యీసందర్భములో యిందుకు సంబంధించిన పోలీసు యిన్స్పెక్టరు, కానిస్టేబుల్లు శిక్షాస్మృతి ౩౦౪ నియమప్రకారము అరెస్టు చేయబడిరి.

మీకుక్కలు భద్రం

గజ్జి మొదలగు మొండివైన వ్యాధులనుండి రక్షణకై బజారులందు అనాథలై తిరిగే, మొదలో పట్టుకొని కుక్కలను బల్దియావారు ప్రకారము చంపుచున్నారు. కాబట్టి బల్దియానుండి దొరికే అనుజ్ఞాపత్రము మీకుక్కలకు మెడలో కట్టియుంచండి. వాటిని దారిన వచ్చేపోయే ఇతర ఆపాయముగా యుండునట్లు వదలియుంచవద్దు. అట్లా చేసినట్లయితే మీకుక్కలు చంపబడును. మీ మీదగూడ బల్దియానూను ప్రకారము చర్య తీసుకోబడుతుంది.

Printed and Published by M. Narayana Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A. L.L.